# చేనేతల అభివృద్ధి, భవిష్యత్తుకు క్లస్టర్ దిక్సూచి కావాలి..!

**- చేనేతరంగం అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తున్న సీయం జగన్ - ప్రతి ఏడాది 85 వేల మంది కార్మికులకు నేతన్న నేస్తం సాయం**

**- చేనేత క్లస్టర్‌పై అవగాహన సదస్సులో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - సదస్సుకు హాజరైన చేనేత జౌళీశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ**







సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, మాట్లాడుతున్న చేనేత జౌళీశాఖ జిల్లా ఏడీ ఎస్.అప్పాజీ

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

చేనేతల అభివృద్ధి, భవిష్యత్తుకు క్లస్టర్ దిక్సూచి కావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో శుక్రవారం పెన్నహోబిలేశ్వర చేనేత క్లస్టర్‌పై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు చేనేత నాయకురాలు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు చేనేత జౌళీశాఖ సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం, చేనేత, జౌళీ శాఖ జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 8 క్లస్టర్లు మంజూరు చేయగా అందులో ఉరవకొండకు 320 మంది చేనేత కార్మికులకు లబ్ధి కల్పించడానికి 1.64 కోట్ల రూపాయలతో పెన్నహోబిలేశ్వర చేనేత కస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని 3 సంవత్సరాల కాలానికి మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికిగాను మోదటి విడతగా 59.32 లక్షల రూపాయలను విడుదల చేసిందన్నారు. చేనేత క్లస్టర్ వర్క్‌షెడ్ ఇతరత్రా కార్యక్రమాల నిర్వహణకుగాను మేజర్ గ్రామ పంచాయతీ క్లస్టర్‌కు 1.2 కోట్ల రూపాలయలు విలువ చేసే 20 సెంట్ల స్థలాన్ని కేటాయించిందన్నారు. ఐదారు సంవత్సరాల క్రితం చేనేత ఆత్మహత్యలు అధికంగా ఉండేవని దీంతో నాడు ప్రతిపక్ష నేతగావున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేనేత కుటుంబాలను పరామర్శించి పార్టీ తరపున ఆర్థిక సాయం అందించి సమస్యలను నాటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ధర్మవరంలో 40 గంటల దీక్ష చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత తన జన్మదినం రోజున రాష్ట్రంలోని 85వేల మంది చేనేత కార్మికులకు ఏడాది 24వేల రూపాయల చొప్పున నేతన్న నేస్తం సాయాన్ని ఐదు సంవత్సరాలపాటు అందించారన్నారు. చేనేత అభివృద్ధిపట్ల సీయం జగన్‌కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే చేనేత ఉత్పత్తు మార్కెటింగ్ కోసం ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటి ఆన్‌లైన్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నారన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేనేతలకిచ్చే రాయితీ సైతం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఉరవకొండ ప్రాంతంలో చేనేతలకు వైసీపీలో పెద్దపీట వేయడం జరుగుతోందని వివరించారు. మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ మాట్లాడుతూ చేనేత క్లస్టర్ పూర్తీ పారదర్శనంగా ప్రతి పైసాను చేనేత అభివృద్ధి, వృత్తి నైపుణ్యాలను పెంపొందించడానికే వినియోగించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరికీ ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలన్నదే లక్ష్యం : చేనేత క్లస్టర్ ద్వారా ప్రతి ఒక్కరికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలన్నదే లక్ష్యమని అందుకే మోదటి విడతగా వివిధ సామాగ్రి పంపిణీ చేయడానికిగాను క్లస్టర్‌కు 59.32 లక్షల రూపాయలు విడుదలయ్యాయని చేనేత జౌళీశాఖ సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీ అన్నారు. 21వేల రూపాయలు విలువచేసే 2 లివర్ జాకార్టు లిఫ్టింగ్ మిషన్‌ను మోదటి విడతగా 67 మందికి, 35వేల రూపాయలు విలువచేసే జాకార్టు విత్ కంప్లీట్ సెట్‌ను 52 మందికి, 25వేల రూపాయలు విలువచేసే ఫ్రేమ్ లూమ్‌ను 39 మందికి, 60వేల రూపాయలు విలువైన వార్పింగ్ మిషన్‌ను ఇద్దరికి, 4వేల రూపాయలు విలువచేసే లైటింగ్ యూనిట్‌ను 320 మందికి అందించడం జరుగుతుందన్నారు. క్లస్టర్‌లో తయారైన ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో విక్రయించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా జిల్లా కేంద్రంలోని ఆప్కో మెగా షోరూమ్‌లో ఉత్పత్తులను పెట్టుకొని విక్రయించుకోవచ్చని వివరించారు. 25 లక్షలతో వర్క్‌షెడ్ నిర్మించడం జరుగుతుందని క్లస్టర్‌కు డిజైనర్, సీడీఓలుగా పుష్ప, ఉషశ్రీ, విఘ్నేష్‌లను నియమించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, చేనేత జౌళీశాఖ డీఓ నరసింహారెడ్డి, వైసీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, చేనేత నాయకులు చంగల మహేష్, యం.సి.నాగభూషణ, మిడతల చంద్రమౌళి, గట్టు ఎర్రిస్వామి, నిమ్మల వెంకటరమణ, కొత్తపల్లి హరి, వేల్పుల వాసుదేవుడు, కరూరు వెంకటేష్, కాసుల ఆంజినేయప్రసాద్, బీరే శివ, అమర్నాథ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నింబగల్లు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

**-గడిచిన నాలుగేళ్ళలో జరిగిన అభివృద్ధిని వివరించే బోర్డు ఆవిష్కరణ**

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ యం.నరసింహులు

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. గ్రామ సర్పంచ్ సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, వైసీపీ రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న తదితరులు హాజరయ్యారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సచివాలయం చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును ఈఓఆర్డీ పి.చంద్రమౌళితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతికు తావులేని పారదర్శక పాలన అందించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎంపీటీసీ ఎన్.ఈశ్వర్‌బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ చిదంబరప్ప, స్థానిక వైసీపీ నాయకులు ఓబులేసు, హనుమప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రోగుల జీవిత కాలాన్ని పెంచేందుకే ఏఆర్టీ మందులు

**-ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎల్లోజీ, డాక్టర్ గంగాధర్**




భారీ అవగాహన ర్యాలీ జరిగిన దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఎయిడ్స్ రోగుల జీవిత కాలాన్ని పెంచే దుకే ప్రభుత్వం ఏఆర్టీ మందులను ఉచితంగా అంది స్తోందని వాటిని ఎయిడ్స్ బాధితులు వినియోగించుకోవాలని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీ, డాక్టర్ గంగాధర్ పిలుపుని చ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐసీటీసీ, ఎల్ఏసీ ప్లస్ సిబ్బంది, లయన్స్‌క్లబ్, రిడ్స్ (రూరల్ ఇండిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ), లింక్ వర్కర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో భారీఅవగాహనర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభు త్వాసుపత్రి నుంచి మోదలైన ర్యాలీ క్లాక్‌టవర్ కూడళి వరకు కొనసాగగా అక్కడ మానవహారంగామారి ప్రజలకు ఎయిడ్స్‌గూర్చి అవగాహన కల్పించా రు. క్లబ్ ప్రతినిధులు ఎయిడ్స్ బాధితులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ ఎయిడ్స్ అక్రమ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, తల్లి నుండి బిడ్డలకు, రోగికి వినియోగించిన సిరెంజీలను ఇతరులకు వాడటం వలన సంక్రమిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులను ప్రేమతో చూసుకోవాలని వారిపట్ల వివక్ష కనబర్చవద్దని పేర్కొన్నారు. ఈ సందర ్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం.సి.జయక్రిష్ణ, కార్యదర్శి ఇంద్రావతి సురేంద్ర, కోశాధికారి శ్రీరాములు, ప్రతినిధులు టి.గణేష్‌బాబు, గంగాధర్, లక్ష్మినారాయణ, విశ్వనాథ్, జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, ఖాదర్‌ఖాన్, శివప్రసాద్, పద్మావతి, ఐసీటీసీ కౌన్సిలర్ రవిప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ కైలాసం, స్టాఫ్ నర్స్ యమున, రిడ్స్ సంస్థ సిబ్బంది షకీలా, మౌనిక, భాగ్య, రేణుక, లింక్ వర్కర్లు నాగరాజు, విహాన్, ఓఆర్‌డబ్ల్యూ తిమ్మప్ప, ఆరోగ్య కార్యకర్త వెంకటేష్ ఆశ కార్యకర్తలు హాజరయ్యారు.

# నేడు వాహనాల వేలం

**గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

గుత్తి పోలీసు అర్బన్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సారా తరలిస్తూ అక్రమంగా పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి, సెబ్ సిఐ వరలక్ష్మిలు తెలిపారు. ఆసక్తిగల వారు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు సూచించారు.

# జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీలకు నెరమెట్ల విద్యార్థులు

**- విద్యార్థులు వి.ఇందు, డి.మణికంఠలకు అభినందల వెల్లువ**

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఎంపికైన విద్యార్థులు వి.ఇందు, డి.మణికంఠతో హెచ్‌ఎం కె.పెద్దన్న, పీడీ కె.నాగేంద్రకుమార్

మండల పరిధిలోని నెరమెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని వి.ఇందు అండర్-17 విభాగంలో, 10వ తరగతి విద్యార్థి డి.మణికంఠ అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.పెద్దన్న, ఫిజికల్ డైరెక్టర్ కె.నాగేంద్రకుమార్ ఎంపికయ్యారని తెలిపారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ విజయవాడలో నవంబర్ 24 నుంచి 28 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో వీరు ప్రతిభ కనబర్చారన్నా రు. వచ్చేఏడాది జనవరిలో బీహార్ రాజధాని పాట్నాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరుపాల్గొంటారని వారువివరించారు. ఈసందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం, పీడీలతోపాటు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతన సీఐ యం.తిమ్మయ్యను సన్మానించిన సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

**- వివిధ సమస్యలను సీఐకు వివరించిన నాయకులు**

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



నూతన సీఐ యం.తిమ్మయ్యను సన్మానిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ యం.తిమ్మయ్యను సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సన్మానించా రు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వారు సీఐను మర్యాద పూర్వకంగా కలిసి శాలు వాకప్పి పూలమాలతో సన్మానించారు. వివిధ సమస్యలను నాయకులు సీఐకు వివరించగా ఆయన సానుకూలంగా స ్పందించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా వ్యాపారాలు చేసుకోవాలని సీఐ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుల్తాన్, హనుమంతు, తోపుడుబండ్ల యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు చక్రధర్, గంగాధర్, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

**అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈఓ

మండల కేంద్రమైన అగళి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓలు భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడులు ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, రుచికరమైన సాంబారును అందించాలని, విద్యార్థుల మెనూపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అగళి ఉన్నత పాఠశా లలో హై టెన్షన్ ఎలక్ట్రికల్ వైర్ కిందికి వాలి వుండటంతో దాన్ని ఒకవిద్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేయించి ఆ వైరును పైకి లాగడానికి ఎంఈఓ-1 భాస్కర్ 3వేలు సహాయాన్ని అందజేశారు.

# గేట్స్ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

**గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



అధ్యాపకున్ని అభినందిస్తున్న దృశ్యం

గుత్తిలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న షావలికి జెఎన్‌టియు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన డిడక్షన్ ఆఫ్ కప్లింగ్ ట్రాన్సీషన్ బై యూజింగ్ డిఫరెంట్ టెక్నిక్స్ అన్న అంశంపై పరిశీలనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, ఎఒ ఇంతియాజ్‌లు ఘనంగా సత్కరించారు.

# మాజీ ఎంపిపి మృతి పలువురు నాయకులు నివాళులు

**- తెలుగుదేశం పార్టీకి తీరని లోటు - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి**

**అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సోదరుడు చంద్రప్ప



నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి

మండల పరిధిలోని మధూడి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి దొడ్డ జోగప్ప (85) అనారోగ్యంతో గురువారం రాత్రి బెంగుళూరు ఆసుపత్రిలో మృతి చెందారు. మాజీ ఎంపిపి మృతికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ సోదరుడు, మాజీ సర్పంచు చంద్రప్ప, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస మూర్తి, తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మాజీ మంత్రి నర్సేగౌడ్, నారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, జడ్పిటిసి ఉమేష్, ముకుందప్ప, రవికుమార్, టిసి శివకుమార్, నరసింహమూర్తి, రమేష్, తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచులు, అధ్యక్షులు, ఎంపిటిసిలు, నాగోజప్ప, కెంచప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి, చంద్రప్పలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి మంచి సేవలు అందించారని దొడ్డ జోగప్ప మృతి పార్టీకి తీరని లోటని ఎంపిపి వ్యవస్థ ప్రారంభమైనప్పుడు మొట్టమొదటి సారి తెలుగుదేశ ంపార్టీ తరపున ఎంపిపిగా విజయం సాధించి పార్టీకి సేవలు అందించారని, అతని సేవలు మరువలేనివని, అతను లేని లోటు పార్టీకి తీరని లోటన్నారు.

# ఘనంగా దత్తాత్రేయ స్వామి వేడుకలు

**అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



భక్త సంకీర్తనలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి దత్తాత్రేయ స్వామి దేవాలీయంలో దత్త సంకీర్తనలు, హరినామ సంకీర్తనలను ఘనంగా జరిపారు. అదే విధంగా తిరుపతి ఇస్కాన్ స్వాముల వారి ఆధ్వర్యంలో అగళి పుర వీధుల్లో దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని భజనలు చేస్తూ ఊరేగించారు. అనంతరం బసవన స్వామి దేవాలయంలో దామోదర హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీచేశారు. ఇలాంటి భక్తికి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటే హింస వైపు ప్రజలు మరలాలని, సౌమ్యంగా ఉంటారని, శాంతికాములుగా ఉంటారని స్వాముల వారు తెలిపారు.

# జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి

**అగళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు

జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైకాపా నాయకులు అభిప్రాయ పడ్డారు. పి.బ్యాడిగెర పంచాయితీలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో సంక్షేమం, అభివృద్ధి బోర్డును ఎంపిడిఓ రవి ప్రసాద్, ఈఓఆర్డి పద్మా, పంచాయితీ కార్యదర్శి ఫణికుమార్‌లు ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం వైపు రాష్ట్రం పరుగులీడుతోందని, అది కొనసాగాలంటే మరోసారి జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, జెవిఎస్ కన్వీనర్ మహేంద్ర, శివన్న, ఎంపిటిసి సురేష్, సర్పంచు మారెన్న, నాయకులు హనుమంతరాయప్ప, సత్యప్ప, రంగప్ప, వెంకటస్వామి, బసవరాజు, రామన్న, లింగరాజు, నారాయణ, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, విమలారాధ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, వైకాపా నాయకులు హాజరయ్యారు.

# ఓటరు సవరణకై ప్రత్యేక కేంద్రాలు

**-తహశీల్దార్ మహబూబ్‌బాష**

**గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



తహశీల్దార్ మహబూబ్‌బాష (ఫైల్‌ఫోటో)

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు జాబితాలో సవరణలకై శని, ఆదివారాల్లో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక సవరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ మహబూబ్‌బాష తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓటరు ముసాయిదా జాబితాను 27న విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఫారం-7,8ఎ సవరణలకు గాను నూతన ఓటుకు ఫారం-6కు తగు ఆధారాలు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

# గుత్తిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**గుత్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ర్యాలీని జడ్జి ప్రారంభిస్తున్న దృశ్యం

ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం, హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆసుపత్రి వద్ద జడ్జి దీప్తి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాధి పట్ల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్‌టిఆర్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ యల్లారాముడు, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, సందీప్, కవిత, కృష్ణవేణి, న్యాయవాది గంగాధర్, పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ్భంగా ప్రిన్సి పాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులపట్ల ఆదరణ చూపాలని ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. ఎయిడ్స్‌ను నిర్మూలించడానికి తగిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్‌సీ కో ఆర్డినేటర్ డా॥డి.ఆదినారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, ఎన్‌సీసీ ఆఫీసర్ బి.ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెబ్‌దాడులలో పట్టుబడ్డ అక్రమ మద్యం

**పుట్టపర్తి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



పట్టుబడ్డ అక్రమ మద్యంను చూపుతున్న సెబ్ అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా సెబ్ అధికారులు నిర్వహించిన పలు దాడులలో అక్రమ మద్యం పట్టుబడింది. జిల్లా పోలీస్ కార్యాలయ వార్గలు అందించిన మేరకు, తూముకుంట చెక్‌పోస్టులో వాహనాల తనిఖీల యందు ఒక ముద్దాయి వద్ద నుండి 40 పాకెట్ల కర్ణాటక మద్యంస్వాధీనం చేసుకొని, ద్విచక్రవాహనం సీజ్‌చేసి కేసునమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు హిందూపురం పట్టణం, పెద్దారెడ్డిపల్లి నందు రెండు ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి ఇద్దరు ముద్దాయిల వద్ద నుండి 120 కర్నాటక అక్రమ మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నారని, హిందూపురం సెబ్ పరిధిలో 1 ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 75 కర్నాటక అక్రమ మద్యం పాకెట్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షకు పూర్తయిన ఏర్పాట్లు

**కొత్తచెరువు,డిసెంబర్ 1, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 3వ తేది ఆదివారం ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తీ చేసినట్లు సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి తెలిపారు. ఈ పరీక్ష నాలుగు డివిజన్‌లలో 12 పరీక్షా కేంద్రాల్లో 2,470 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్‌లు 12 మంది, డిప్యూటీ ఆఫీసర్లు 12 మంది, రూల్ ఆఫీసర్స్ 4, ఇన్విజిలేటర్లుగా 115 మందిని నియమించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు నిర్వహించబడుతుందని డిఇఓ తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పెనుకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ సర్కిల్ శ్రీకృష్ణదేవరాయల సర్కిల్, తెలుగు తల్లి సర్కిర్ మీదుగార్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి నియంత్రణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కలగజేయాలని, ఇందుకోసం వైద్య ఆరోగ్యతోపాటు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, అనధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారిని వివక్షకు గురి చేయరాదని వారిని ప్రేమతో ఆదరించాలని కోరారు. జిల్లాలో హెచ్ఐవి తగ్గుముఖం పడుతోందని గణాంకాలు తెలుపుతున్నాయని, హెచ్ఐవి నిర్మూలనలో కృషి చేస్తున్న అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తులు ప్రభుత్వం అందించే మందులు తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని తెలియజేశారు. హెచ్ఐవినివారణలో కృషిచేస్తున్న ఉద్యోగులకు, ఎయిడ్స్‌నియంత్రణ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వేతనాల కోసం మౌన దీక్ష చేపట్టిన సచివాలయ ఉద్యోగులు

**మడకశిర టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



నరసన తెలుపుతున్న సచివాలయ ఉద్యోగులు

గ్రామ సచివాలయాలు సమస్యల పరిస్కార వేదికలని సచివాలయ సిబ్బంది మనస పుత్రులని నిత్యం వల్ల వేసే పాలక ప్రభుత్వం పెద్దల మాటలు నీటి మూటలనే రీతిని తలపించేలా ఏకంగా సచివాలయ సిబ్బంది వేతనాల జపాన్ని నిరసిస్తూ మౌన దీక్షకు పూనుకోవడం చర్చనీయాంశంగా మారింది. నిస్వార్థంగా విధులకు అంకితమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న నగర పంచాయితీ అధికారులు తమకందాల్సిన నెలవారి వేతనం విషయంలో సవతి తల్లి ప్రేమను వలకబోతున్నారని ఆరోపిస్తూ శు క్రవారం నగర పంచాయితీ కార్యాలయం ముందు దీక్షకు పూనుకున్నారు. నగర పంచాయితీ సిబ్బందితోపాటు దీటుగా విధులు నిర్వరిస్తూ, ప్రభుత్వ పతకాలు ప్రజల దరి చేస్తూ వస్తున్నా సచివాలయ సిబ్బంది జీతాల కోసం నగర పంచాయితీ అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుందని వాపోయారు. నెలవారి జీతాలు అందక తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ కుటుంబాల అవసరాల నిమిత్తం గృహోపకరణాలు కొనుగోలు చేసిన వారికి సంబంధించి నిర్ణీత గడువులోగా ఇఎంఐలు చెల్లించకపోవడంతో దుకాణాల యాజమాన్యాం నుంచి తీవ్ర ఒత్తిడిని ఎ దుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా పచారి కొట్టు, ఇతరాత్ర వారి నుంచి సైతం మానసిక ఒత్తిడికి గురవుతూ వస్తున్నాయన్నారు. దీంతో ప్రతి నెలా జీతాలు సక్రమంగా ఇవ్వాలని కోరుతున్నాప్పటికీ సర్వర్ మొరాయిస్తుందని కుంకటి సాకులు చెబుతూ కాలం సాగతీస్తున్నారన్నారు. ఈ మధ్య కాలంలో కార్యాలయంలో సర్వర్ మొరాయిస్తూ ఉండడంతో జీతాల చెల్లింపు ఆలస్యమైందని సాయంత్రంలోపు జీతాలు చెల్లిస్తామని వెంటనే విధులకు వెళ్లాలని ఆయన సూచించడం విశేషం. జీతం కోసం మౌన దీక్షలో నగర పంచాయితీ పరిధిలోని ఆరు సచివాయాల్లో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర కార్యాలయ సిబ్బంది అందరూ హాజరై వినతిపత్రాన్ని కమిషనర్ ప్రభాకర్‌రావుకు అందించి దీక్ష చేపట్టారు.

# వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**రొద్దం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

రొద్దం మండలం, కోగిర గ్రామ సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆ సచివాలయ పరిధిలో మొత్తం సంక్షేమ పథకాల లబ్దిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేసిన మొత్తాన్ని హైలైట్ చేస్తూ సంక్షేమ పథకాల బోర్డును అలాగే పార్టీ జెండాను ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆవిష్కరించారు. అనంతరం ప్రజా ప్రతినిదులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామ/వార్డు వాలెంటీర్లతో కలిసి సంక్షేమ, మేనిఫెస్టో హామీలు, రాష్ట్ర అభివృద్ధి గణాంకాలతో కూడిన బ్రౌచర్‌తో ప్రతి గడపకూ వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రజలకు చేసిన మంచిని వివరించారు. ఈ కార్యక్రమంలో యంపిపి చంద్రశేఖర్, కన్వీనర్ బోయ తిమ్మయ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ కలిపి శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సర్పంచు రమాదేవి, రామకృష్ణ, రవి, గోపాల్, శ్రీరాములు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, జెసిఎస్ కన్వీనరన్లు, సర్పంచులు, వాలెంటీర్లు, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

05ATP01_05ATP01.qxd 01-12-2023 PM 11:39 Page 1



## బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులను శుక్రవారం ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కదిరి ప్రజల కల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో బైపాస్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో రోడ్లను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. నిరంతరం పనులు జరిగే విధంగా ఏరాపటు చేసుకుని త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గాండ్లపెంట,డిసెంబర్ 1,ప్రభాతవార్త: గాండ్లపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ మహేశ్వర మారుతి,బాబా ఫకృద్దిన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాటాలడుతూ ఎయిడ్స్ వ్యాధి అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధం కలుషితమైన రక్త మార్పిడి వలన వస్తుందని,ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడమైనది.తరువాత వైద్య సిబ్బంది అందరూ హెచ్ఐవి గురించి చర్చిద్దాం సమాజాన్ని కాపాడుదాం,ఎయిడ్స్‌ను దూరం పెడదాం హెచ్ఐవి సోకిన వారిని కాదు అని నినాదం చేస్తూ ఎయిడ్స్ నివారణ దానోత్సవం ర్యాలీని గాండ్లపెంట పురవీధులలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉపేంద్ర రెడ్డి,పార్వతమ్మ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న ఫయాజ్‌బాషా, కమీషనర్ రవి, తదితరులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని నంద్యాలరోడ్డులో వు న్న మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ కార్యాలయం నుండి స్థానిక అశోక్‌పిల్లర్ వరకు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ బాష, మున్సిపల్ కమీషనర్ రవి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అశోక్ పిల్లర్ వద్ద మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు.

## వైసీపీ ప్రభుత్వంది అవినీతి లేని పాలన

### - మరోసారి సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

### - ప్రజా సంక్షేమ పాలనకు జగన్



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా ప్రజలకు చేరవేయటమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి మహేష్ అన్నారు. మండల పరిధిలోని తాళ్లకెర-2 సచివాలయం (బిటిపి) గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్ బోర్డును ఆవిష్కరణ చేసి ఎందుకు జగన్ కావాలి అనే క ఆర్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జెండాను ఎగురవేసి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో ప్రజలు తెలిపిన కష్టాలకు అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టో రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందని జడ్పిటిసి మహేష్, వైసిపిమండల కన్వీనర్ గౌని లక్ష్మికాంతరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, ఆర్‌టి కాంతరెడ్డిలు అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి పార్టీని ఆశీర్వదించి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

## పెంచిన ధరలను విరమించుకోవాలి

కదిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

శ్రీమత్ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ అధికారులు కేశ ఖండన సమర్పించు టికెట్ ధరల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని కదిరి కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త బాలకృష్ణ యాదవ్ తెలిపారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త నచ్చు బాలకృష్ణ యాదవ్

## రేషన్‌షాపును తనిఖీ చేసిన తహశీల్దార్



రేషన్ పంపిణీని తనిఖీ చేస్తున్న తహశీల్దార్ వెంకటరెడ్డి

అమడగూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని చికిరేవులపల్లిని రేషన్ దుఖానాన్ని శుక్రవారం తహశీల్దార్ వెంకటరెడ్డి తనిఖీ చేశారు. ప్రతి నెలా 1వతేదీ నుండి నిర్ణీత సమయంలోపు ప్రతి ఒక్కరికి రేషన్ అందించాలని ఎవరికి ఇబ్బంది కలిగించకూడదన్నారు. మండలంలోని మొత్తం రేషన్‌షాపులు 1వతేదీ నుండి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, విఆర్ఓ మొహిద్దిన్, డీలర్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి 69వ జాతీయ మహాసభల గోడపత్రికల విడుదల



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఈ నెల 7,8,9,10వ తేదీల్లో ఢిల్లీలో జరిగే ఎబివిపి 69వ జాతీ య మహాసభల గోడపత్రి కలను పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల లో ప్రిన్సిపాల్ శైలేంద్రకు మార్ చేతులు మీదుగా విడుదల చేశా రు. ఈ సందర్భంగా ఎబివిపి అనంతపురం విభాగ్ కన్వీనర్ అఖిల్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సహాసభ ల్లో విద్యా రంగానికి చెందిన సమస్య లపై చర్చ పరిష్కారానికి తీర్మానాలు చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఒడి షమీర్‌బాష, నాయకులు రాజు, సాయి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



గృహాలను పరిశీలిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని ఆర్డీటి కాలనీలోని జగనన్న లేఅవు ట్‌లో ప్రభుత్వం పేదలకు నూతన ంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణం పను లను శుక్రవారం యువనాయ కు లు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పరి శీలించారు. ఆయా నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చే సి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆయన సూచించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## దంతలపల్లి సచివాలయంలో ఏపికి జగనే ఎందుకు కావాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని దంతలపల్లి సచి వాలయంలో శుక్రవారం ఆం ధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావా లి అనే కార్యక్రమాన్ని అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలనలో పేద మధ్య తరగతి కుటుంబాలకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తు న్నారన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు రాజేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు శివనా గిరెడ్డి, పెద్దిరెడ్డి, బాలవెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి, పురుషోత్తం నాయు డు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్‌కాలనీలో వున్న వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రికి వచ్చిన వారితో వైద్యసేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. తాడిపత్రి చుట్టుపక్కల గ్రానైట్, నల్లబండలు, సిమెంట్ పరిశ్రమలు ఎక్కువగా వున్నాయని దీంతో వివిధ కారణాలతో ప్రతి రోజు ఆసుప త్రికి చికిత్స కోసం వంద నుండి 150 మంది వరకు వస్తుంటారన్నారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రెండు నెలల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆ స్థానం ఖాళీ ఏర్పడిందన్నారు. దీంతో ఆసుపత్రికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుప త్రికి వచ్చే వృద్ధులు కూర్చోనేందుకు కుర్చీలు లేకపోవడంతో వారు కింద కూర్చోవాల్సి వస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రంలో మరిన్ని వసతులు క ల్పిస్తే బాగుంటుందని ఆసు పత్రి కి వచ్చిన వారు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి డాక్టర్‌ను అందుబాటు లో వుండే విధంగా చూస్తామని వారికి తెలియచేశారు. ఈ కా ర్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి బాల కంబ గిరి, యువ మోర్చా పట్టణాధ్యక్షులు ఈశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రికి వచ్చిన వారితో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది - వైసిపి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

వైసిపి పాలనలో అర్హులందరికి సంక్షేమ ఫలాల ద్వారా లబ్ది చేకూరుతోందని వైసిపి తాడిపత్రి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ పేర్కొన్నారు. పట్టణం లోని బుక్కపట్నంవీధి సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలని కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇందులో భాగంగా సచివాలయం పరిధిలో లబ్దిదారులకు 8,00,21,984 రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా 4,10,56,202 రూపాయలు మొత్తం 12,10,78,186 రూపాయల లబ్ది చేకూరిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమ త్రి జగనన్న చేసిన సహాయం మరవకుండా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించుకుందా మన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎంత ముఖ్యమో తాడిపత్రికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అంత ముఖ్యమని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు బాబ య్య, రంగనాథ్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, హబీబ్, మహమ్మద్, గురు శంకర్, గఫూర్, కృష్ణయ్య, వార్డు కన్వీనర్ మధు, వైసిపి యువనాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న జావిద్‌ఖాద్రీ

## విశేష అలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరా జేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం అర్చ కులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజ స్వామి, గంగాధర్‌శర్మలు అమ్మ వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అర్చకులు చంద్ర శేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంక రించారు. అదేవిధంగా శ్రీసీతా రామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాల కు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివా రిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీరాజరాజేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్స వం సందర్భంగా మండలం లోని తిమ్మ ంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్‌సి ఆఫీసర్ డాక్టర్ కీర్తన ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడు తూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలి యచేశారు. ఈ వ్యాధికి ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందచే యడం జరుగుతుందని డాక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మినారాయణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ బాబురావు, స్టాఫ్ నర్సులు జయలక్ష్మి, రేష్మ, సుందర్ రాజు, ఎల్‌టి హరి, హెల్త్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, దిలీప్, ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, ఎఎన్ఎంలు అరుణ, జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యేలు

### -హాజరైన జెడ్‌పిచైర్‌పర్సన్, జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్‌లు

నార్పల రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

గ్రంథాలయ వ్యవస్థను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ఆధునికంగా తీర్చిదిద్దిందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై వుందని ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి శుక్రవారం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో నెరవేరని నూతన గ్రంథాలయం కల వైసిపి ప్రభుత్వంలో ఎంపి తలారి రంగయ య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సహకారంతో దాదాపు 25 లక్షల నిధులతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజంలో మమేకమై వున్నాయని, ఈ వ్యవస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునికి వుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక గ్రంథాలయాలను ప్రభుత వ్ం చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తోందని, డిజిటల్ గ్రంథాలయాల వ్యవస్థను జగనన్న ప్రభుత్వం గ్రామస్థాయిలో పేదలకు సైతం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలని, గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం ద్వారా ఎంతో జ్ఞానం పెంపొందించుకోవచ్చన్నారు. గత ప్రభుత్వాల్లో చేయలేని పనిని జగనన్న ప్రభుత్వంలో చేసి చూపించామన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నాలుగు గోడల మధ్య కూర్చుని సముపార్జించే విజ్ఞానానికి సార్థకత రావాలంటే పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. కాలం ఎంత ఆధునికత దిశగా వెళుతున్నా గ్రంథాలయాల విలువ శాశ్వతమైందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సర్పంచు మనీల సుప్రియ, ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, మిద్దె కుళ్లాయప్ప, మండల అధికారులు ఎంపిడిఓ దివాకర్, తహశీల్దార్ హరిబాబు, పంచాయతీసెక్రటరీ అశ్వత్థనాయుడు, గ్రంథాలయ అధికారి శిరీష, వైసిపి కార్యకర్తలు మన్నిల శివయ్య, పల్లె భాస్కర్‌రెడ్డి, చికెన్ గోపాల్, జానగాని శంకర్, బారిక నరసింహ, గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని మండల సమస్యలపై సమావేశం

పుట్లూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలోని మండల సమస్యలపై బిజె పి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీని వాసు లురెడ్డి నాయన పల్లిలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని మేజర్ సమస్యలపై చర్చించడం జరిగింది. శింగనమల నియోజక వర్గంలోని మండలాల్లో బిజెపి బలోపేతం చేయాలని, మండలాల్లోని సమ స్యలను ఏ విధంగా పరిష్కారం చేయాలని చర్చించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు కార్యక్ర మాన్ని మరియు నకిలీ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్ల తొలగించాలని ఎన్నికల కమీషన్‌ను బిజెపి నాయ కులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్పల మండల అధ్యక్షులు కమ్మరి కాశీవిశ్వనాథ్, గార్లదిన్నె మండల అధ్యక్షులు గోవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశమైన బిజెపి నాయకులు

## హెచ్ఐవి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - వైద్యాధికారులు

యాడికి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

హెచ్ఐవి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాడికి వైద్యాధికారులు శ్రీరామ్ పరమేశ్వర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరిం చు కుని శుక్రవారం ప్రభుత్వ వైద్యశాల నుండి ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం గాంధీ కూడలి వద్ద మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధి కారి మాట్లాడుతూ రక్తమార్పిడి, సురక్షితం కాని సిరంజీలు, లైంగిక సంపర్కం ద్వారా ఎయిడ్స్ వ్యాధి సక్రమించే అవకాశం వుందన్నారు. యువత మేలుకో హెచ్ఐవి గురించి తెలుసుకో వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం, ఎయిడ్స్‌ని దూరం పెడదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమలం వైద్య సిబ్బంది జిబేదా, రామచంద్ర, రాంప్రసాద్‌గౌడ్, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## యాడికి మండలంలో పర్యటించిన జె.సి అశ్మిత్‌రెడ్డి

యాడికి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని కమలపాడు, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయ కులతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొ న్నారు. కమలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరి స్తామన్నారు. అనంతరం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, జనసేన మండల కన్వీనర్ సునీల్, రవికుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, విక్రమ్, బయపరెడ్డి, శ్రీహరి, గోపాల్‌నాయుడు, నెట్టికంటి, నీలకంఠారెడ్డి, దివాకర్‌రెడ్డి, గోపాల్, కమలపాడు సర్పంచు కంబగిరి, లక్ష్మణ్, రాజారెడ్డి, నాగేశ్వర్, భాస్కర్, శరభారెడ్డి, బాబు, నగేష్, సమీర్, దాదా బాష, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

## ఎయిడ్స్ భూతాన్ని తరిమికొడదాం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎయిడ్స్ భూతాన్ని తరిమికొడదామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కళాశాల నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ బాలప్ప మాట్లాడుతూ హెచ్ఐవి చాపకింద నీరులా విస్తరిస్తోందన్నారు. అవగాహనలోపం, నిర్లక్ష్యం కారణంగా కొందరు ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారన్నారు. అక్రమ సంబంధం, రక్తమార్పిడి, సురక్షితం లేని ఇంజక్షన్ల వల్ల ఎక్కువగా ఎయిడ్స్ రావడానికి అవకాశం వుందన్నారు. హెచ్ఐవి నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయన్నారు. ఇందుకు తగిన జాగ్రత్తలు తీసుకుని ఎయిడ్స్ నివారణకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు లక్ష్మీరంగయ్య, శివారెడ్డి, మైనుద్దిన్, ఖాజాబి, పాండురంగ, రంగారెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

